ఆంధ్రభూమి వివిధవాఙ్మయపత్రిక
ఆదివారం 23-5-1971

షోడశకుమార చరిత్రము

(గతవారం తరువాయి)

'మదనలేఖ' కథ

శ్రీ ఆంధ్రీయమందలిది 'మదనలేఖ. ద్రుహిణునికి ద్రౌపదివలె నింతీరునికి పుట్టినది. తన యన్నతోగూడి కావ్యనాటకాలంకారాదుల నేర్చినది. అనుమాన ప్రమాణ్యయగు మదనలేఖతోడ గురు తనూజను చదువుచున్నాడు. వీరికిటి సొన్ని హిత్వ మెక్కువగా నున్నది. ఇద్దరును కలిసి మెలిసి తిరుగుట కవకాశమున్నది. అందున ప్రేమగాని, యిష్టగాని జనించుట కవకాశమున్నది. మదనలేఖను గురునుతుఁడు కామించినాడు. దేవసేనను 'ధీధవంతుడు' కామించుటలో నసహజత లేదు. దాని కనువగుస్థితిని కవి వెనుకగాని ముందుగాను చెప్పిన బాగుండెడిది. ధనవంతుఁడు కోరినవెంటనే నట నవ్వాని దుర్లక్షణమును నొకమాత్రైనను దేవసేన విమర్శింగిలేదు వాని ప్రార్థనలకే తరగిపోయిందా లేమ. నరే! నా భర్త ననుకొందక నన్నుని నను కొందుటనని యన్నది. అంత తొందరగ నొకనికి తొంగిపోవుటలో సారస్యమేమున్నది. దేవసేన గుణములకిటు నాహాతము జరిగినది. కాని యిప్పట్టుననే మదనలేఖ యసమాన శాలగా సౌగంధికలందు లేఖయై ప్రకాశించినది. తనను కామించినవాడు 'ధనవంతునివంటి సామాన్యుడుకాడు. నహోధ్యాయి యైన గురుతనూజుఁడు. అట్టియెడ నామె యౌనవన్న నొకకష్టము, కాదన్న నొక కష్టము కలదు. వెనుకగోయి, ముందు నూయి ప్రత్యక్షమైనవి. ఆమె యపుడు మాటలాడిన తీరుఁ జూచినచో నిట్లనిపించునప్పుడు.

'దేవసేన మాటి రెడిరివాడు కోర్కె నెరింగించినంతనే' అట్లా వనతకాలేదు. ఎందు కగు ననుదాని కడ నవంత శాస్త్ర పద్ధతి ప్రాగల్భ్యమును, పొందిత్యమునున్నది. మొట్టమొదట

"కదియవచ్చిన వాని కళ తెరింగినది."

తరువాత జటుతగునయ్య విప్రుడ వహీన గుణాఢ్యుడ వీవు నీకునే మొదటి కలుగంబలి దొడ్డవుగ: కమించుచెన్న పుణ్యన కుంతు పిన్నుఁడ

శక్తిని జనులేమి యంద్రుఁడు, మది జాంఘయె గల్గిన నగ్ని సాక్షిగా జిలిశెన వట్టికాక, వృధ నేయుట ధర్మమె కన్యాత్వముస్

కరుఁ వతకికిఁ గన్యాధర్మం

కెవలికఁ గొలయంగుచె పెండి యెవ్వరికైనం

గకికోఱిన తుత్తుఱు మఱి

ముంతుతునె రసికుఁడగు వాడ మోతు

వివేకా:

వంటోకింపుటలో చిత్రమగు వైచిత్రము న్నది. తేసిన వని హీనమైనది. "ఇటు" అన్నదానిలోనది యిమిడియున్నది. విప్రుడవు. అన్ని జాతులలోను, జాతిలో నేకాక నీతియందు సర్వగుణుడవు కావల సినదానా! వవన్నంయర్థమిమిడున్నది. తర్వాత 'అహీన గుణాఢ్యుడ' వీవన్నది. అటువంటి నీకిట్టి దౌష్ట్యమేల! ఏమిపోవు పాడుకాలము నీకన్న మెత్తని విసురున్నది. నేనోపిన నోపవచ్చును. పైమాట నేనెట్లును నొప్పుకోను, అదట్లుంచ నదర్మమగు దీనిని విన్న 'నాతండ్రి యూర్చునే. అదిగాక లోకులేమంటరు. 'అగ్నిసాక్షిగా చెట్టపట్టిగాని యిటువంటి కాంక్ష కూడదన్నది. అదట్లుంచి వదతికమర వలమగు 'కన్యాత్వమును వృధ నేయుట ధర్మమా! యని ప్రార్థించినది. పువ్వు వంటిది స్త్రీ. పూవునకు తావి యెట్టిదో మహిళకి శీలమట్టిదన్నది. ఎంతటి మాట. తలంచేది. ఇట్టి సంభాషణమా అన్నయ పౌత్రకేళి! వాడు వినకున్న 'నీ చెవులరంధ్రములందివారి తెరిగించి చక్కఁ జేతు నన్నది. చివరికి 'నేఁజేసిన పరిస్థితిలో' నాపాతి యభిమతమున నీకిడ కతరు పొందక మున్నపట్టునన్నది. చివరికిన్ను మాట వనమానుడుగ మనీషను నిలబెట్టుకొన్నది.

అనంతరము పొందబడ్డి కడుపులు. చతురులు అన్నయ పాత్రలకిట్టి పాకచక్యము పొందిత్యమెక్కడిది. 'దశ కుమార చరిత్రము'ను మించగా 'షోడశ కుమార చరిత్రము' వ్రాయవలెనను కాంక్షతో యుదరపడిలో పొవుము కథా సంవిధాన గరిమ, రసపోషణ, పాత్రపోషణలను పొవమన్న యమరలిపోయినారు. ఇంతు షోడశ కుమార చరిత్రమే ఉన్నది కాని. షోడశ కుమారులు పుట్టి కుమారుల చరిత్రములు లేవు. ఈ విమర్శించిన కథను వ్రాయుటలో అన్నయ, అనంతయల, పద్ధతులు వేర్వేరు. అన్నయకథ—కథ కాఱే. కాని అనంతయ కథ 'యట ఉత్పత్తి పాలనము యొక్క మహిమను

చెప్పుట కొఱకే యుద్దేశింపఁబడినది. విక్రమ కేసరికి మౌనభంగము కలించుట శేతాళుని యుద్దేశ్యము. అన్నయయనదే తలఁచెను. దాన కలిగెడి ఫలాఫలముల చింత యతనికి లేదు. కథసాగిన చాలు.

పష్టాశ్వాసమున కాదంబరిలోన వైశంపాయన శుకమునుఁ దలపించు వృత్తాంత మొకటున్నది. బాణుని పలికే యితడును కమలాకరుని ముందు 'ప్రతీహారకాంతను వర్ణించును. శుకమునకే రెండర్థములుగల యార్యా పదిపించును. పూర్తిగా నరయుట కాస్కారములే కిటట గ్రంథపాతమైనది. పదునెడుమంది కుమారుల చిత్రచిత్రగాథలకు కమలాకరుని వృత్తాంతము సంగమ తీర్థము బలోపరిణమించినది.

పరికించి చూచిన నిండు వీరశృంగారములు ప్రధానాంగ రసములుగా పరిపోషకములయిన వనిపించును. అద్భుతాది

ఇరివెంటి వెంకటరమణ

రసములతోఁబాటు నొకచో హాస్యము తక్కఁగాఁ లోపింపఁబడినది. వసంతకుఁడు శ్రీమన్నారాయణుని వేషముదాల్చి "మకర దంష్ట్ర"ను మాయపుచ్చి చంపిన విధానము—ఆజఆలివర్తనము కడుపుబ్బ నవ్వించును.

శ్రీకాంతుని వేషమునుఁ బూనిన వసంతకుని నిజమైన శ్రీకాంతుఁడనుకొన్నది. బిడ్డచే నెట్లయిన రెకమెండ్ చేయించుకొనిన కొంపితో నమరాలయమునుఁ జేరబోవలె ననుకొన్నది. అట్లు బిడ్డకు చెప్పినది. అది యమ్మమాట వసంతకునకుఁ జెప్పినది. వాడు దాని పని బట్టవలెనను కొన్నాడు. ఇట్లు చెప్పినాడు.

"ఎల్లి యేకాదశినెంతయు స్నానదానాదులు జేసి—పెదతలను చెంపల నడుచునెత్తి ముంచుట నైదుకూకట్లుండునట్లు బోడి గుండుఁ జేసికొని, మెయినిండ సింధూరపుఁబుడికొని, జేత కత్తిబట్టి ది గంబర వైరాత్రి నిచ్చెనకో పురిదేవళము తోరణ కంబమెక్కి, నిచ్చెనవుచ్చియందు' మన్నాడు. ఆదేవళమునకిది పోకముందే వెళ్ళి 'ఎవరికీ కనఁబడకుండ నతఁడి బ్రాహ్మణాది జనములువిన 'నీ టి బా త్రి మహామారీ వతనమగు"నని చెప్పి వచ్చినాడు. "ఆ మకర దంష్ట్ర" జూర్తుకొంతుఁడు చెప్పిన చొప్పున తుఁ. తప్పక, నెరవేర్చినది. అంతటి జంత యంతలో మోనపోయినది. వసంతకుఁడొకవేళ తోరణ కంబమెక్కి భయపడి దిగువచ్చునని యెమో పొమొనిచ్చెనకూడయోక్కొనవెంటనే పొరద్రోయుమన్నాడు. అది కంబమెక్కి, గాలితాకిడికి నిల్వలేక బెగ్గడిల్లి "పడుకు—పడుకు"నని యరచినది. మారీయమో: పడుకు ననుచున్నదియని 'పడకు—పడకు'మని వారు ప్రార్థించిరి. దాని నిజమైనబాధ యెవ్వరెరుంగలేకపోయిరి. చివరకు క్రిందపడి యకాల మరణముఁజొందెను. నృసింహలముఁ జేరజోఱు యది నృసింహలముసేఁ జేరినది.

కథానాయకుడు

అన్నయ 'తన కావ్యమునకు నాయకునిగాఁ గమలాకరుని నుంచుకొనెనని మనము నుహాయానముగ గ్రహింపవచ్చును. కథానాయకుఁడగుటకు వలసిన గుణగణము లతనిలో తన్నుట్టవు. కథాభాగమునుఁబట్టి ప్రభాకరుఁడో! విక్రమ కేసరియో! కథానాయకులు కావలసి వచ్చును కాని యెంత పెద్ద కథయైనను, వచ్చి చివరికి కమలాకరునితో ముడిపెట్టఁబడినది. కథ మొదలైనది కమలాకర వృత్తముతో, నంతమైనది యతని వివాహముతో, అతడు చేసిన పుణకార్యము లేకున్నను, రాజకుమారునిగా, నితడు కథానాయకునిగా నిలఁబెట్టవచ్చును. కమలాకర గాథ యన్ని గాథలకు సంగమ తీర్థమువంటిదని మునుపే చెప్పినదిట పునశ్చరణ చేసికొనవలెను.

'కథానాయిక - హంసావళి'

రెండవనాయిక - కమలమంజరి పాత్రచిత్రణము

ఈ కథకు నాయిక హంసావళి. కాని హంసావళిని వంచించి కాశీ మొదట కథా

అజ్ఞాత చరిత్ర పుటలు

హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటల వ్యాసపరంపరలో నాలుగవ వ్యాసాన్ని అనివార్య కారణాల చేత గతవారం ఈవారం కూడా ప్రచురించ లేకపోయాము. వచ్చే ఆదివారం నుండి ఈ వ్యాస పరంపరను యథా ప్రకారం కొనసాగిస్తాము. —సం.

మల్లెపూలు

గలగలలు చెలరేగినవి. తన స్నేహితురాలు — బావ పీఠినిఁ బానినది. మిత్రత్వముఁ ద్రోసి రాజనినది. తానేల నతని చేపట్టరాదనుకొన్నది. ఉపాయముల యరపటిలో మునిగినది. అతనినిఁ గూర్చి యమాయిక యగు హంసావళి మనోవథ పూజ మొకపెట్టున గొర్తంట నరికివేసినది తాను చూచిన కమలాకరుని వేరొక విధముగా వివరించినది.

కమలాక్షి భవన్మానన

కమలాకరమిత్రుడైన 'కమలాకరము'

రమణుండుగాడుఁ దన్నా

మమువాడితండు రాజమర్కట మరయన్, అన్నది.

కమలాక్షి! నీహృదయ కమలాకర మిత్రుడైన యా కమలాకర మా పతి యతడు గాడట. అతనిపేరు నితనిపేరు నొకటియట. అంతేకాని యతడు వేరు యితడు వేరు. వీడా! రాజమర్కట మనుచున్నది. కోతిమాట విని పించి కోత వుట్టించవనిచ్చుగాఁబోలు. అంతయే గాక వికృతవేషి యన్నది. వృద్ధుఁడనివయస్సు నాజప్పనికి తెలిపినది. కుదువయని, వరికి గడ్డమువాఁడని, యసహ్యము గల్గనేర్చి కూర్చివలికినది. పైరూపునను యది చూచినదేమో! కాని వాని యాంతర్య మెరుంగుటకు దానికి సమయమెక్కడిది. దానికి హంసావళి, యమాయికయని తెలియను నందుకే "ఇంకతో" కూర్చిరాత్మునని, పాపకర్ముడని, అధిక పాపలుఁడని చెప్పినది. ఒకవేళ హంసావళి యిట్లు తెలియనని యతఁడు గు ననుకొందము. అమెకంటె యిది రెండాతులెక్కువ నదివి నదికాన విని, తెలిసికొంటినని జవాబిచ్చు

(మిగతా 4 వ పేజీలో)

"ఏంటయ్యో అట్లా కొట్టుకు సత్తుందారు" అంటూ కిళ్ళీ కొట్టుదగ్గర నుంచున్న పావయ్య నడిగాడు, అప్పుడే అక్కడ కొచ్చిన బన్నన్న.

"ఆ! నాయాళ్లు బాగా తప్పుతాగి బాదుకుంటుండారులే" అన్నాడు పావయ్య.

చిన్న కల్లుపాక. అందులో రెండు చిన్నచిన్న టౌన్లైలనిండా కల్లుంది. ఆ టౌన్లైల చుట్టూ ఈగల్లా రుమ్మని ముసిరినట్లు ముసిరి ఉన్నారు పాటక జనమంతా.

కల్లు పాక చుట్టూ మురికి గుంటలు దుర్వాసనల్ని వెదజల్లుతున్నాయి. చర్మమంతా గజ్జి పుళ్ళతో-రక్తాలు కారుతూ దోమలు ముసురుతూ, పురుగులు గజిబిజిగా పారాడుతున్నాయి. గజ్జి కుక్కల మీద ఆ గజ్జి కుక్కలు పెంట కుప్పల మీద పొర్లాడుతున్నాయి అలాగే.

ఆ పెంట కుప్పల్ని మరింత దుర్వాసనల్ని రేగొట్టుతూ పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ తింటున్నాయి పందులు. ఆ ప్రక్క కల్లుపాకలోనే వాటితో పాటు మరింత అధ్వాన్నంగా పళ్లుమఱచి ఆడా, మగ వంటి మీద గుడ్డలున్నాయో లేదో కూడా గమనించకుండా - ఒకరి మీద ఒకరు పడుతూ, లేస్తూ కల్లు ముంతల్ని బాకీ చేస్తున్నారు.

పాకముందు వచ్చి బూతుల్ని నోటికి వచ్చినవన్నీ తిట్టుకుంటున్నవారు కాస్తా-మల్ల యుద్ధంలోకి దిగారు. పెద్ద, పెద్ద మానులు నేలపై ధభాల్న పడ్డటు-క్రిందా మీదా పడుతూ తన్నుకుంటున్నారు. అంతలో ఎవరో వచ్చి వారిని విడదీశారు.

"ఒలే! ఇయ్యాల నీ రక్తం కల్లనూత్తానురా, లేకపోతే నాపేరు పానకాలే కాదు

(మిగతా 4 వ పేజీలో)

వర్ణనీతి

—చిలువూరి ఝాన్సీలక్ష్మి

ఆ!" అంటూ పీసాల్ని మెలిపేస్తూ గర్జించాడు పానకాలు.

"దొమ్ముంటే ఇప్పుడే రాలే. మాబాగా నవాల్ సేత్తుండాడ్. నాబాకీ సెల్లించనేదు! పైగా నాతోనే కొట్లాటకొత్తావా. దొంగ నాయాలా..." అంటూ అందర్నీ విడిపించుకుని పానకాలు మీద కురికి, బలం

కథానిక

కథ్ద మీద మీద బుక్కి నెల్లు పోతు నారాయణ.

"అబ్బా! నీయాలి నీయక్క నంపితివి గదరా" అంటూ క్రింద పడ్డాడు పానకాలు.

చిన్నా, పెద్దా అంతా ఒక్కసారి అక్కడికి వచ్చి గుమిగూడాడు. "ఓరి నాయనో! ఇంకే ముందాదయ్యో. నా మొగున్ని నంపేసినాదయ్యో, తండ్రీ నేతులు పడిపోను- ఈడి పెల్లాం తాడులేగా ఈడు నాశనం గానూ" అంటూ వచ్చింది పెద బొబ్బలెరుతూ పానకాలుపెళ్ళాం నుబ్బులు అక్కడికి గుండెలు బాదుకుంటూ అందరూ నారాయణ్ని మెడపట్టి గెంటూ లేక మోస్తూ కొందరు, చేతులు బొబ్బ లెక్కినా లెక్కచేయక పారా, నాగలి చేత పట్టేవారు కొందరు.

ఎండనకా, వాననకా, రేయనకా, పగలనకా కష్టించే శ్రమ జీవుల ప్రతుకు లెవరి కోసం! ఎవరి కడుపార్తం ఎలా ఉంటుందో!

* * *

మిల్లు యజమాని కూలీ జనానికి లెక్క చూసి బట్వాడా ఇస్తున్నాడు. కాని వారమంతా బాధలతో కృంగిపోతూ తేసిన ఆ గొడ్డు బాకీలేల వేదన- ఆనమయంలో మాయమయ్యింది. ఆ రోజే వందుగ వారికి దొరికిన ఒక్క రూపాయి తబ్బులే గంపెడంత ధనం వారికి.

కూలీ లందరూ బట్వాడా పుచ్చుకుని వెళ్ళిపోయారు. పానకాలు మాత్రం అక్కడ మిగిలాడు. ఆవారం కూలీలెక్క చూసి ఇచ్చాడు యజమాని పానకాలుకి కూలి.

ఇదేందయ్యా. నేనియారమలో రేత్రి పతి ఏడు దినాలు జేత్తి గంద. దాని క్కూలి మూడు దినాలకే ఇత్తిరి. ఇంకా రెండు దినాలదేదయ్యా" అన్నాడు పానకాలు ఇచ్చిన డబ్బులు లెక్కచూసుకుని.

"అంతా లెక్క చూసిచ్చాబెట్టు..." అన్నాడు యజమాని.

"ఏంది బాబయ్యా నేను అబద్ధమాడుతుండానా ఏంటి!" రెట్టిస్తూ అన్నాడు పానకాలు.

"అరే దెబుతుంటే సీగ్గాదూ సీడబ్బు మాకెందుకూ అంతా లెక్క చూసిచ్చా మెట్లు" గట్టిగా అరిచాడు గుమాస్తా.

పానకాలు ముఖం పాలిపోయింది. ఏదో పెద్దది పోగొట్టుకున్నట్లు ఆతురతగా:-

"ఇదేందయ్యా! ఇంకా రెండు దినాల కూలి రూపాయి రెండణాలు వత్తాయి. ఆ డబ్బుల్తో మీరు మేళ్లూ మిద్దెలేమీ కట్టుకోలేరు లెండి బాబయ్యా. నాకు రెండు పూటలకి గింజలొత్తాయి. అన్యాయం బాబూ. నాకిచ్చేయండి బాబూ" అన్నాడు పానకాలు.

"ఏయ్ ఏంటి నీ వాగుడు,నువ్వు బదురోజులు పన్లోకి వచ్చినట్లు ఈ పాడు బుక్కులో ఉండొద్దూ. ఇంక' మీమెట్లా నీక్కూలిచ్చేదిరా?" వినుక్కున్నాడు యజమాని.

"రామ, రామ.ఇదేంటి నాయల బాబూ ఇంగ మీరట్ల కనికరిగొడుతుంటే నేనేటి సెప్పను. మీ మాటలు ఎట్టా ఉండా సెల్లుతాయి బాబూ. మాంటి సేతకాళ్లోల్ల మాటలేం సెల్లుతాయి..." అంటూ పానకాలు మాటలు పూర్తి చెయ్యకముందే-

"ఏంటి మరి న్యాయం దాగతు. నా బాకీ ఎగ్గొడితే" అన్నాడు అక్కడే ఉన్న నారాయణ నిశ్శబ్దంగా వగకొట్టి.

"అరే నాకొందెలే పావముండగా నేను ఓర్పి మౌనం చెయ్యనుకా. ఒకతి కడుపులు కొట్టి మనమేం బాగుపడుకాం. నారాయణా! మీ డబ్బులు ఎగ్గొట్టి పారిపోనులే. నా బట్వాడా రాంగానే ఇత్తాలే. ఇదిగో ఇట్టా కడుపార్తాన్ని గిజగిజలాడిత్తూ పేదల నోళ్లకొడుతుంటే- నేనేం సేయను మరి! మనలో మనకు కొట్టాలు పెట్టేదీ- ఈ పెద్ద మనవలే.. "

"ఈ బాల్లే నడవందంరూ ఇక్కడి నుండి" అదిరించాడు గుమాస్తా.

"ఇదో! ఓ అయ్యా నాకూలి నాకిచ్చేయండి, నేనెల్లాలి. రూపాయ తబ్బుల కిట్టా పీకులాడుతుండారు" అన్నాడు పానకాలు గిరువుతనం వ్యక్తపరుస్తూ.

"ఏంది పానకాలూ ఇక్కడ కూలా మర్రణ పడుతున్నావు! ఏంటి నాబాయబా ఇక్కడకూడా మొదలు పెట్టారా ఇద్దరూ" అంటూ వచ్చాడక్కడికి ఐన్నన్న.

"ఏం దినేదయ్యా. నాయం మీరన్నా ఇసారించండయ్యా. అన్నాయంగా మా కడుపులు కొట్టి, మా బిడ్డ పావల్ని నాశనం సేత్తుండారు. నీనేమో ఐదు దినాలు ఎక్కువ-కూలి సేత్తే మూడు దినాలకూలే ముట్టినాది. ఇంగా రెండు దినాలు కూలి వ్వలేదు. ఇయ్యమంటే లేదంటుండారు. మీరైనా న్నాయం సెప్పండి బాబా" అంటూ బన్నన్నతో మొర పెట్టుకున్నాడు పానకాలు.

"అంతేగాని మీరిద్దరూ కొట్లాడుకోవట్లేదు గదా మళ్లీ" అన్నాడు బన్నన్న.

"నేదు బాబూ- మా కష్టజీవుల హృదయాలందరివీ ఒకటే బాబూ. ఎన్ని సొత

మిగతా 4 పేజీలో

ఆ రోజు మా బాస్ రాలేదు. అసిస్టెంట్ డాక్టర్ మధు క్లాసు తీసుకుంటున్నాడు. మాతో బాలా లిబరల్‌గా ఉంటాడాయన. అప్పుడప్పుడు ఆయన జీవితంలో జరిగిన మరచిపోలేని సంఘటనలను నవ్వుతూ, నవ్విస్తూ చెబుతుంటాడు.

"సారీ! డైం ఎలాగూ అయిపోవచ్చింది. లెక్చర్‌కు బదులు ఏదైనా యింకో యస్సిడెంట్ జెప్పండి"అన్నాడు నాగరాజు. మెడకు వేలాడుతున్న స్టెతస్కోపును ఏప్రాన్ జేబులో పెట్టుకుంటూ.

మేమంతా పంత పలికాం.

ఆయన నవ్వుతూ చెప్పడం మొదలు పెట్టాడు.

"కాలేజీ నుంచి రాగానే పుస్తకాలను అల్మైరాలో పెడదామని తలుపు తెరవగానే మల్లెల వాసన మత్తుగా తగిలింది ముక్కుకు. ఉలిక్కి పడ్డాను.

వంట గదిలో కెళ్లి అమ్మ దగ్గర కూర్చుని- "ప్రభావతి వచ్చిందామ్మా" అన్నాను. అరటికాయ చెక్కు తీస్తున్న అమ్మ తలెత్తి: నవ్వుతూ.

"అవున్నాన్నా! నిన్నడిగింది. కాలేజీకి వెళ్లాలని చెప్పాను. సాయంత్రం వస్తానంది." అంది అమ్మ.

పరాకుగా అడుగులో అడుగు వేసుకుంటూ నా గదిలో కెళ్లి, యాజీచైర్‌లో కూర్చున్నాను.

ప్రభావతి, నేను, చిన్నప్పట్నుంచీ స్నేహితులుగా ఉండే వాళ్ళం. మా యిళ్లు యెదురు పొదురున ఉండడమే అందుకు కారణం.

వయసు పెరుగుతున్న కొద్దీ ప్రభావతి నాతో దూరంగా మసలడం నాకు బాధగానే తోచేది. హైస్కూలు చదువుతోనే ఫుల్‌స్టాప్ పెట్టించేశారు ప్రభావతి అమ్మా నాన్న గార్లు. నేను కాలేజీలో చేరిన తరువాత ప్రతిరోజు సాయంత్రం నా దగ్గరి కొచ్చి కాలేజీలో జరిగే విశేషాల నడుగుతుండేది. ప్రభావతితో మాట్లాడుతూంటే టైమే తెలిసేది కాదు. దాదా పిట్టగోడ మీద కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్న మాకు చీకటి పడిందని అమ్మ చీవాట్లు పెట్టేదాకా గుర్తుకొచ్చేది కాదు.

ఒకరోజు సాయంత్రం క్యారమ్స్ ఆడేంత్ చేసి "ప్రభ" యింకా రాదేమిటని మదిలో వినుక్కుంటుంటగా మెరుపు తీగలా వచ్చిందామె. ఆనాటి ఆమెరూపం యిప్పటికీ గుర్తుంది. తలకు స్నానంచేసిందేమో— పిచ్చే పిల్లగాలికి చెదురుతున్న ముంగురులు నుదుటి మీద, చెంపల మీద నాట్యం చేస్తుంటే, సరాగాలు వాటిని సర్దుకోవడం యిప్పటికీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. పదులుగా వేసుకున్న జడలో మల్లెలు తురుముకొని,వనదేవతలా నాకంత దూరానే నిలబడి తదేకంగా చూస్తుంటే, నేను లేచి "ప్రభ"కు దగ్గరగా వెళ్ళి జుట్టుల మీద చేయి వేసి, దగ్గరగా లాక్కొని— అని యింకా ఏదో చెప్పబోతూండగా—

"సారీ! కట్. నెక్స్ట్ క్లాస్ యిక్కడే ఉన్నాను" అన్నాడు నుదాకర్ నవ్వుతూ.

[illegible]

[illegible]

mcm/pb/39a ఇటి

"ఉల్లాసకరమైన తాజా రుచిని అనుభవించండి
మీ దాహమును తీర్చుకోండి!

గోల్డ్ స్పాట్ యొక్క రుచి అపురూపమైనది. దానిని త్రాగుట వలన ఎంత మజా వస్తుంది! దాని మధురమైన తాజా రుచిని ఆనందించండి. పర్వతములోని చెలి ఏటిలో జాలువారుచు గల ఈ పానీయమును త్రాగి పాతలేని ఆనందమును పొందండి.

మజా మజాగా తాగండి.. గోల్డ్‌స్పాట్ త్రాగండి!



పోడశకుమార చరిత్రము

(శివ పేజీ తరువాయి)

పోలినా అయినను, అమెకంతటి విశ్రాంతి యెక్కడిది. అట్లు వర్ణించియు విడువక నింత హంసావళి యెదలో నేమూలలో నేశాంతియైన యిష్టమున్నచో దానినికూడా ననహ్యముగా పరిణమింప దేయవలెనను కొన్నది. దానిని జూడగానే దానికి దయ్యంబోయను భీతిచేగుండె పగిలినదట మరియు నూరంతయునుగూడా దాని దౌష్ట్యమునుగూర్చి చోరోళ్ళయనుచున్న తన్నదిరి. ఇట్టివానికిచ్చుటకు నీతకంటి కెట్టి బుద్ధి పుట్టినదోగదమ్మా!యని వాపోయినది. దాని యభిశాయోన్నులు మిన్నుముట్టినవి. హంసావళి కోర్కెలు మన్నుముట్టినవి. ఇంక నవరి దశగా నెచ్చిలిపై తనకున్న ప్రేమ పొంగిపొరల.."

"ఏమిటేయదాన నెక్కడ జూత్తునే

నితనిబొందు ని న్ను నెట్లు(జాయి" ననుచు కన్నీళులనుం గూడా గార్చినది. మోహమున్మత్తంతా చేయించినది. ఈ విధముగా నెంతో (శమకోర్చి, తదవాళ్ళు, తూర్చి, నేర్చి బలికిన యా మాటలు ఈపెలుగా నెవరు గ్రహ్యం(లట్టలేక హంసావళి మూర్ఛబోయెను. కమల మంజరికి తన వాక్పటిమ సాఫల్యాన్నారమయ్యెను. తెలియెట్లయిన, తుదకు తన వేసము దాల్చి తన్నియావదనుండి యుద్ధరించుచున్నది. "కమల మంజరి" కంతలంతి కావలసిన దేమి? అని పొంగిపోయి బయలువడలేదు. మెల్లగా నరే నీకంతె నాకెవరున్నారనుచు

"తూరిమి చెలికిందానా!

పోరామిరిగానిదోటి పోటియె" ననియూ కార్చినది. కమలమంజరి వాక్పభావమత్య మోహమై పోయినది. మాయ కితలు తెలియుని హంసావళి అదే పదివేలని పీరలు తాదవు లిచ్చినది. తననెక్కడ దాతువన్నది. అది పురివెలువల నాన పూదాటలో బూరుగు చెట్టుకోటరమ్మున నుంచినది. తాను కృతకు హంసావళియై పెంద్లాడినది. నాటిరాత్రి శిబిరంబునకు పురిదెచ్చితిరి. ఆ తోవలో కమలమంజరి ఈ(మాని కోటరము జూచెను. అ ప్రయత్నముగా దానిగుండె వివపూరితమై వణికినట్లు నటించి, భీతితో కమలాకరుని కౌగిలించెను. అతడు కారణమడిగెను. అది తన్నొకడైత్యుండా బూరుగు చెట్టునుండి బయటపెడెననెను. అతడు దానిని దగ్గము చేయుదగెనెను. ఇంత నా మార్గమున కంట కము లేదనుకొన్నది. కాని నర్పభీతిచే నవ్వటికే హంసావళి యీ తరువును విడువి యుండెను. అందుమున కమలాకరుని (వక్కనున్న కమలమంజరిని గాంచినది హంసావళి. దానికపటకృత్యమును నెమరు వేసికొన్నది. పొగిలి పోయినది. ఒక రాతు కమలాకరునకు జ్వరము దగిలెను. వైద్యులు "హంసావళి కరస్పర్శనంబున నితి తగ్గు"ననిరి. కృతక హంసావళి కన్నుడు కుత్తుకవైకి వచ్చినది. కాని గమ్మత్తుగ తప్పించుకొన్నది. బాగరక్షమును తూన్యలింగమున నభిషేకించి తన్మాంతరమును నివేదించిన నిది మాను మని.చెప్పి యేర్పాటు చేయించెను. ఇదంతయు మరొకంతుకు కూడా నుపయోగించినది. హంసావళికి కమలమంజరి చెలికత్తె. దీనికి చెలికత్తె నశోక కళిక యని యింకొకటున్నది. అది యీ తన తుర్మ మెరింగి యొకవేళ బట్టబయలు చేయునని వానిభయము. అందుకే లింగ పూజానిమిత్తంబుగ "నరబలి" వృత్తాంతమును చెప్పుక 'నశోక కళికను వెంబడింతుకొనిపోయినది. పూజా నిమగ్నయైన నశోక కళికను కత్తిని వ్రేయ దగ్గ చెను. వేర్లెటు దప్పెను. అది తప్పించుకొని "భూతము-భూత" మని పరుగులు పెట్టెను. అవవరణ వస్త్రయై, అలంబుకేశభారయై, యసిధారియై వచ్చు నది విజముగ దయ్యము పలె నుండెను. అట్టిదేల్చని భటులుబంధబంధములు చేసిరి. దానికరము ముగినినది. హృదయంగమ మైనది కమల మంజరి పాత్ర పాపము కలవన్నది. దానినింత చేయించినది. చివరికి (ప్రాణములు త్రియించినది. దానిచరిత విషాదతమో కలిలకమైనది. ఈ పట్టాభిషేక అన్నయ పాత్ర పోషణ కమత్కారమును వెల్లడి చేయునది. (వతచౌటను నిట్టి శ్రద్ధయున్నశాస్త్రము కమనీయమై యుండెడిది. హంసావళి కథయనిచరకు శుభాంతమగును. ఇది కథా వైవయిక వర్యాలోకనము.**

కథానంవిధాన, రసపోషణ, పాత్ర చిత్రణాది విధానము లంతట, నన్నింట మనోహరములుగాకున్నను, కవి కవనము మాత్రము నుప్రసన్న వరితిని హృదయంగమమై యలరారుచున్నది. కవికి మిక్కుటములగు (ప్రబంధ పద్యనలందాన క్షిలేదు. అందుకారకే తగినవి, విరళములైన పద్యన ములుగాక నితర ములిందులేవు. పుర, గజ, తురగాది వర్ణనలయినను సుప్రసన్నముగ చేయబడినవి. సమాసాలపటి యొక్కడను గోదరింపడు.

హస్తినాపురమును గూర్చి కవియిట్లు చెప్పును, అది కన నైనది.

రాలెల్లను రత్నంబులు,

జేలెను రాజసంబుతెరకునుం బొర

స్త్రీలెల్లను బద్మినులు, పురి

శ్రీలను, తియింపవళమె శేషనక్షినస్"

హస్తినలోనున్న రాంన్ని రత్నములు. సౌందరణ పురములలో రాలు పడియుండ నిట రతనములు పడియుండునను మాట. బేలెల్లను రాజసంబులేనట.పరివంటపంటలందు (ప్రణుతికెక్కినది. చెరకు పంటయు శ్రీయానహమే. స్త్రీలలో పెద్దజాతులుండెడు. వానిలో "పద్మినీ జాతి" శ్రేష్ఠమైనది. రాలు-చేలు-స్త్రీలు-శ్రీలు నలితములైన పదములివి. పద్మమునకొక వింతశోయగ మబ్బినకు.

కమలమ్మ గర్భమ ధరించినది. గర్భిణులకు సాఇమగా కొన్ని వింత సోయగములు గల్గును. వానిలో చనుమొనలు నలుపగు టొక్కటి. అవుడు కవి యిట్లనును.

పరతి చనుదోయి హేమకుంభముల

కంటె

నొప్పు గజకుంభములకంటె నొప్పు

నగ

జనుల కనుబాటుపగిలికంటెనొప్పు నుగ

గర్భ సంపదం జనుమొనలకప్పుఁదేలె

కమల చన్నులున్నతములైనవి. పెరుగైనవి. వానింజూచి జనులిట్లాడుకొనిరి. ఇవి హేమకుంభములకంటె పెద్దగైనవి. గజకుంభముల కంటె గొప్పయినవి. అనియింతలింతలుగా జూచిరిగాబోలు. వారి వన్నె దోషము దగినదని. చనుమొనలు లిండినవి. అనగా నల్లనైనవి. గర్భిణి సహజ గుణము నిరాకరింపక విధముగా భావించి చెప్పుచున్నారు కవి. తక్కిని భావన.

సుస్థిరానిసుఁడగు సాధకుని ముందు (ప్రత్యక్షమైన సుందరి

"అలినీలవేణి కతాంతకారంబులో

మదనాంధకారంబు పొదివికొనఁగ

నరుణారుణాధర యువర రాగంబుచే

భావజ రాగంబు పట్టుకొనఁగ

చంచలనేత్ర దృగ్జాలంబుచేత ద

ర్పక బాణజాలంబు పర్వికొనఁగ"

నున్నదట అనుందరి. అలినీలవేణి. తద్వేణీకారకాంధ కారమునకు, మదనాంధ కారము పొదివికొన్నదట. అరుణారుణమగు నధర రాగమునకు భావజరాగము పట్టికొన్నదట. అది చంచలనేత్ర. తచ్చంచల నేత్ర దృగ్జాలమునచేత, దర్పక బాణ జాలము పర్వికొన్నదట. కవి భావన మహనీయము. నీలవేణి, అరుణారుణాధరము చంచలనేత్రములు"పద్యమున లాన్యములు చేసినవి.

తటి దుద్భద్ధమైన మేఘమునుఁజూచిన వనమయూరము పొంగుట సాఇమ.దానిని (ప్రకృతమున నిట్టినుపదించి రూపకాలంకారమున నడిపినారు.

అంగన కలకీ మేఘము

సంగతటిద్ద్యుతియుఁ జూచి యనురాగ

ముతో

నంగజు కేళి మయూరము

రంగిని నమ్మద విమూర్ఛ భావుఁడ

నైతిన్.

అమె కొప్పు- మేఘములకప్పు. ఆమె యంగము విద్యుల్లతిక. కొప్పు నల్లనిది. మేఘము నల్లనది. అందుకే కలకీమేఘ మన్నారు. మెరపునకొక యొరపున్నది. అంగమునకొక సొలపు మెరపున్నది. మన్మథత్వమున్నది. అంగము తటిత్తులు నది. అట్టి యువతిని చూచినవారు అంగజు కేళి వనమయూరమైనారు.

మేఘమును,తటిద్ద్యుతిని గాంచి మయూరమిక నమ్మద విమూర్ఛ భావ కాకుందు నట్లు?

"వనితలుగాని, యేఱులుగాని యొక్క కోటనుండి వానిన తిరిగి యటకుపచ్చుట కర్థం" యని కవి యొకచోటనుని నోట బల్కించిన పల్కు లక్షరశః సత్యములు. కవి చూపులను వర్ణించిన తీరు నుంచ రము. గణనీయము.

"జలజ దళంబులందజలి చంద్రమరీ

చల గతి నేయుచుం

గలువల యొప్పులందెగడి కాదు

పెరుంగల మించి కామున

మ్ముల తెలువంబు గీద్వరది నుత్తెపు

జల్లుల బోలఁజాలు చూ

పుల.....

ఈ చూపులు దాన నలేంద్రుని పుత్రి కవి. చుంచినవి వైశ్యకుమారుని. అవి క్రమక్రమముగ పరిణమించిన విధ మరయవలెను. జలజలములు జల-జ-ములు. జలముల నహజగుణమునైత్యము. అనగా చల్లనివి. తజ్జములగు నివియు చల్లనివని తాత్పర్యము. చంద్రుడు శీతకరుఁడు. శీతత్వముతోపాటు, మన్మథత్వమును గలవి. వానిని గేలిసేయ జాలునవి యెట్లుండునో వనించలేవు. చంద్రమరీచులు తెల్లనివి. చూపులను నల్లనివిగా వర్ణించుట కవి సమయ సిద్ధము. చంద్రమరీచులచెగడుట పొందురత్వమునుగాదు. మన్మథత్వమున వెంటనే 'కలువల యొప్పులందెగడి' యనుటచే నీయూహ పొడముటకు వీలులేదు. కలువలు నల్లగల్లలని (గహింపవలె. వానియందలములు పెద్దవి. కలువల కంటె పెద్దవా కళ్ళని యర్థము. కారు మెరుంగుల మించినవి. కజ్జలాన్వితములై విశాలభావ సురములైన 'కనీనికల' చంచలతో నడిమించినవట కామున రూపులు (ప్రకాశము. ఆపుపుట్టుములు సునిశితము లైనవి. వైశిత్యమునవి కామునములు త్రోసి రాజనినవి. యివ్విధముగ 'చటుల'- 'గేలనేసి'- తెగడ'- మించి' గీద్వరది" మించినయూచూపులు ముత్తెపు జల్లులుగా పరిణమించినవట. ఎంత మనోహరములైనవో గదా యాచూపులు.

సూర్యాస్త చంద్రోదయ వర్ణనములు తక్కువగా చేయబడినవి. అస్త సూర్యుడు అశ్రీకు సౌందర్య సేవాలిక్షేకమునకు జలధి ముంచిన పేటురలశము"పలెనున్నాడట. సౌందర్యరాగము.

దినలక్ష్మి యినుడు చనుటయు

నరుగుచునము సేయఁ బశ్చిమాచల

మునుగా

ట్టినయెఱ పంటల" పోలిక నున్నదట

రాజు వచ్చుటకు, సూర్యుని యస్తమైన సంధి కాలమున దివి యరాజకమయినదని చెప్పుచు తన యసమాన శ్లేష ప్రాగల్భ్యమును (ప్రదర్శించెను.

సీ॥ మధుప సంఘంబులు పట్టి మల్లాడుచు

కుహరం బంబులు చూఱఁగొనఁ

దొరంగ

ద్విజకోటి సన్మార్గ విహరణంబులు

దక్కి

యడగినజాతుల నాశ్రయించె"

"ఒతుల దేరువలేని భామల దగ్గరి

మారుండు భీతి నిండారఁ జేసె.

సీ॥ మహి విపేకులు ఘనతమోమాలుదైరి

యేక వర్ణత వాటిల్లె లోకమునకు

నధిక తేజస్వియగు నినుం డస్తమింప"

మధువరము తుమెద; మధు పాయి

(బాగుబోతు)

కుహరయము = నల్లగల్లు; భూమి

చూఱఁగొనుట = కొల్లగొనుట, దూఱఁగొనుట

పట్టి పట్టాడుట = వ్యాపించుట, పట్టిని చెనగాడుట

ద్విజ = పక్షి, (బాహ్మణ

సన్మార్గము = (శేయోనుపథము;మంచి మార్గము

జుజాతులు- కు+ జాతులు-చెడ్డలు; చెడ్డజాతులు (నీచ జాతులు)

యను దర్పద్ధమం గైకొని పద్మమును విరిసి = విరిసి కూర్చి యద్దము చేకోవలెను.

"లోకమున యేకవర్ణత వాటిల్ల" నను నిది సహజము. లోకమున వర్ణాశ్రమ ధర్మములున్నవి. అవి పాటింపఁబడ నప్పుడు. నందరొక్కటే యైనప్పుడిక' నేక వర్ణత కాక మరేమి యుండును. ఇదొక పరమగా నర్థము.

లోకమున 'మూనిటో వ్యాప్తముగా నాక్రమ్మ యంధ కారమే వ్యాపించి యుండ 'నిక యేకవర్ణతే' కదా యుండును.

గతి నిర్జిత హంసావళి యగు హంసావళి నిట్టు వర్ణించెను.

సీ॥ నెల చందురుని కాంతి నెమ్మోము

నృజియించి

యకలంక విలసం బలపరించి

కలువ తేఁకులమించు కన్నుల గావించి

నిత్య విరాసంబు నెలవు కొలిపి

చక్రవాక పిఠాతి చన్నులు గల్పించి

హాయని యొప్పులు పరగఁజేసి

కరి కుంభ విన్యాస క్రిగఁబడి చక్ర

మొనరించి

కామదారునును జిగిగుదురు కూల్చి

సీ॥ వనజ భవు నృష్టి నిర్చు గైకొనక తాన

మీనకేతుండు పేద్క నిర్మించె గాక

మూడు జగముల గెలుగు పూలోడు

లందు

మాకవెశ్వర కన్యకఁ జోలఁ గలరె.

మొదటి పాదమునకు రెండవ పాదమునకు కల సంబంధములో కవి కవనీయ (ప్రాభవము కమనీయము. చంద్రుని కాంతి వైభవము నర్వ విదితము, ఆ నెఱ చందురుని కాంతితో నెమ్మోము సృష్టి యించుటలో గొప్పతనము లేదు గాని చందురునికిలేని స్వయం (ప్రకాశత్వమును గూర్చుటలో నున్న దంతయు. "అకలంక విలసనం బలపరించి" అని యందుకే యన్నారు. కలువ తేకులు- స్నిగ్ధత్వమునకు మౌగ్ధ్యమునకు శైశిరత్వమునకు వెడ్డినది పేరు. అట్టి వానితో కనులు పోలి వానికిగల 'క్రందిద్రి' కానమును బోధించినారు. (నిత్య (ప్రకాశ యుతములుగా జేసినారు. చక్రవాకములకు పి యోగ ము న్నది. జోరుగ నుంచుట (ధాకప్పుడు మూలమే. కాని వియోగమును దూరముచేసి చన్నుల జేసినారు. జేమైనది. అందుకే పాయని యొప్పులు గల చక్రవాకములఁ గైకొనుట జరిగినది. కలి చక్రకములను కరి కుంభములనుట గణనీయము కాదు. కరికుంభములకు లేని కొమరారు నునుజిగి గూర్చుటయే కొంతా తడగినది.

హంసావళి విరహమును 'నశోక కళిక కమలాకరునకు చెప్పునప్పటి స్థితి హృదయంగమ మైనది.

మన్మథోపాలంభన పట్టి పిట్టన్నది: 'కమల మంజరి' తనసెచ్చెలి మేను నుద్దీపించిన మదనతాపము వాయకున్న నిట్టనును:

చం॥ హరునిటలాగ్నిరూపతిజు నంగజు

దప్పడవుట్టె రామచే

శ్చంద్రుడు శపించనంబికరవంబిం

బ్రగ్మరగల్గె రాహు

నిష్ఠురగతిఁబట్టి మ్రింగినను రోహిణుఁడు

వెల్లడివచ్చెఁ దెల్లిలో

యేవిరహులొందియున్న శని

పీడియుపీడద యేమిసేయుడున్.

విరహోద్దీపకములు కొన్ని గలవు. వానిలో శిశుమలు-మన్మథుడు-చంద్రుడు (ప్రాముఖ్యత(బడినవి. అంగజుని నిజ నిటలాగ్నిని దగ్గముచేసినారు శివుడు. కాని విరహుల దురదృష్టమ యన్నట్లు తిరిగి (బతకినాడు. రాహువుడు కోయిలల గళములు పడిపోవునట్లు శపించినాడు.కాని తిరిగి రావములు వచ్చినవి. చంద్రుని రాహువు మ్రింగెను. కాని మళ్ళీ వెల్లడి వచ్చెను. ఇదంతయు విరహులశని. చంద్రాంగజమైకముల 'శని' పీడినది. కాని యీ విరహుల శనిమాత్రము పీడ నట్టే పీడ పరలవచ్చినది. మధురమైనదీ పద్యము.

(గ్రహములు తప్పినపుడు మానవులు బాధిలువడుదురని జ్యోతిశ్శాస్త్రము. జలరుహములకు నూర్యజలము లేకున్నది. చంద్రుడా!యెప్పకున్నాడు. అందున నవి బాలగుంది నవట. జలరుహములుచంద్రోదయమున ముకుళించుట సొబగు.

గీ॥ జలరుహములునూర్యజలమేమి

యనుటేమి

చంద్రుడొప్పకునికి (జాలు గుండె

గ్రహజలంబులేని జాలంబు నెంతటి

నీరులు గలుగువారుఁ జిక్కువడరె."

ఈ విధముగ అన్నయ కవిత్వము నిర్భరనజ్జశిరోధార్యమైయలరారుచున్నవి. కవి కవనమెప్పటికిని నవనము మాదిరి జగచ్చివంబరమగ పరిఢవిల్లవలను అనుయాశయము.

(అయిపోయింది)

సాంబశివానందలహరి

—పోత్తుకూచి సాంబశివరావు

మాదిరి నిర్వికారనిధి, చుట్టుంగట్టుల వృక్ష వీథులన్
సాదె, నిశాలమాత్రమున నంగము నంతనతీవి కోరలన్
లేదె దరించె గొధుడు విలీన సువర్ణ తరంగ పీరలన్
రాదెమదిన్ మదీయ మధురాధరమణీ (ప్రియగాఢ (ప్రేమలున్

ఒంటినిపేరి, శీర్షమున ఆంటెను మట్టి కరోజమున్ అరే
తుంటలు తుట్టలైనగిని, తూగెను గన్నము పీగలాలమున్
కంటికి తెమగానిపుర, నిన్నలకొనెదు శిలంబు నా
యింటికి దూరమైనదను! యీగతిదెల్పుల సోమ్మకోగలన్

ఎండిన పూవు, పన్నుపగు లేమియలేక నిటూరగానని
ల్పుంటిని మాదు, పూలమలోతులు చేర్చుచుబొన్ని పట్టా జీ
వుంచదనుండెనన్ని నిరతత్వకతల్ మెరలింపు పట్టకో
పంతాకర్షిన రావలదు! పంతిన అశలు భాగ్యదివ్యవే!

ఆ పొరుగాటి నుంచికి, నువోనిని, పర్వాలపన్నులన్ నిదా
పీపుగ మంగళార్చులిని ఇంపులు కూర్చును, గంతలోని యే
(శేష్ఠులుగల్గుచో, నిరమణాంత నమీరసమాంత జాలమున్
పీపగ నంతకాంతు, కలలాకి నమన్, నుమపెట్టరాగదే

బానుడు (గ్రుంకి, కంచెలను, భావము పంగనంపిన్ నీరిన
(ప్రనగమున్ వెలార్చె, మమీభూతం నుద్భవమైని వెల్లుల్
ఆనమమంచుతిం, నిరసాధన నంతను శోభ రేఖలే
కానగవచ్చె, తన్వి తనకౌగిలి చేరగ దేయుదోకలన్.

నేను తుంచ నాదుమను, నిత్యము జెత్తిన చంద్ర భాయలన్
స్నానము చేత కోరుదును యావనచే పరభాగ్య సంపదల్,
కానదె కంతమందు (ప్రజరత్నులనింద విపాలమాలనే
పూనినసర్పనన్ పిలువ బూదిని రాల్పును దూర్తమాస్త్రులన్.

నీడిది కొత్తయానము, మదోంతపిలంతల రంగుపూల వి
చ్చాదెను, నాదు కోరికల చక్కటి ఊపలమిత్తి వృక్షమై
చూడగవచ్చె, దూరమున చూతను యాలత వేగ జాకి అ
ఊదల వృక్షమున్ పెనసి ఊగును, సంగిని చేరిపోవగా

భారత రాజధాని పరిపాలనలో చిరకాలముండి, ఈ
చేరిన కోర్కెలన్ వరుసలా రమణీయత చిల్చుచున్, శుభా
కారముదాంది భవ్య కళకాంతుల దివ్యత (ప్రజ్వరిల్లె గా
సారము నీరమున్పడిన సత్వలితాంవె వచ్చులెర్పగా

ఇందియదేశమే మనకు ఇందిరయై జనియించెనో, మరే
పండిత వంశ జాత పరిపాలన జేయగరాదె, యీ (ప్రజా
ఖండన పాలనన్ తరుణి పాచిక ఆటలు విస్తుగాదె, యిం
దేం! రసురక్కులన్న! ఎటు కన్నులు నెగ్గిన ఆమె తీరగా

పంచయు లాల్చివేసి నౌకపైలును చంకనవెట్టి, వృక్షులన్
మించుల నింగిపైకెగిసి, మిన్నుకు మన్నుకు తాడుకట్టి
పంచవు తెల్లువారల నుపాయముజే పిలిపించి వేడికన్
దించదునంచు తియ్యగ కుతీంచు నుకుంబున మాయనాతడే
(వరెనకుదన్న నేరమయి !! వాస్తవమెప్పుడు నమ్మ శెవ్వరున్)

వర్గనీతి

(శివ పేజీ తరువాయి)

పటు పడినా మాలాంటి పేదల కడుపులు కొట్టి హలోమాకే కొట్టాటలు పెట్టితమాసా నూత్తారు తుల్లు. వాల్లకేం బాబూ మారాజులు. ఎన్నో ఆటలాడినా "నెల్లతాయి" అన్నాడు నారాయణ.

అక్కడనుండి విప్పుడు వెళ్ళిపోయాడో మిల్లు యజమాని. కూలీ జనం అంతా కూడా వెళ్ళిపోయారిళ్ళకు. గుమాస్తా ఆఫీసు రూములకి తాళాలేస్తున్నారు. మిగిలింవల్లు పానకాలు, నారాయణ, బస్వన్న.

"ఎందో నాకేంతెలుసు యజమాని ఇవ్వమన్నట్లు ఇస్తాను. కావలిస్తే రేపు వచ్చి అడుగు" అంటూ గేటు తాళంవేసి వెళ్ళిపోయాడు గుమాస్తా.

"పదండి పానకాలూ-రేపు వచ్చి అడుగుదాంలే" అంటూ దారి దీతాడు బస్వన్న.

* * *

"ఏంటాలు బాబూ" అంటూ యజమాని ముందుకెళ్ళాడు పానకాలు.

అప్పుడే టిఫెన్ కాఫీ కడుపునిండా తిని, పాన్ నమిలుతూ దర్జాగా ఖుర్చీలో కూర్చుని ఉన్న మిల్లు యజమాని పానకాలుని చూసి "ఏంటి వచ్చావు" అన్నాడు తలూపాడు.

"ఏంలేదు బాబూ నిన్న రెండు దినాల కూలి ఇవ్వలేదు తమరు. అది తీసుకుందామని..." చేతులు నులుముకుంటూ వినయంగా అడిగాడు పానకాలు.

"ఇంకా కూలేంటోయ్ నిన్ననే అంతా లెక్కా చూసిచ్చాముగా!" అన్నాడు యజమాని ముందున్న వాలుబల్ల మీద సొబగాశంగా కాళ్ళు పెట్టుకుని కుర్చీలో దేరగిలబడుతూ.

"నేను బాబూ ఇంగా రెండు దినాల్కి ఇయ్యాలి బాబు" అన్నాడు పానకాలు.

"నిన్ననే చెప్తే మళ్లా ఈ రోజుందు కడుగుతున్నావ్! అంతా ఇచ్చేశాముగదా వెళ్ళు. వెళ్ళి పని చూసుకో-" సమాధాన పరుచ బోయాడు యజమాని.

"ఏంది బాబూ నోరు నచ్చినోల్లమని అడిత్తుండారు. రూపాయ పైసెలు మా మొఖాన పారబోసుకోతే ఎల్లిపోతాం గందా. ఊకే సతాయిత్తుండారు. మా కష్టం ఉంచుకుంటే మీకేమొద్దాది?" అంటూ వచ్చాడు నారాయణ.

"ఐతే ఇప్పుడేమంటారోయ్" రెట్టించాడు యజమాని.

"నా కూలి నాకిప్పించండి బాబూ" అన్నాడు పానకాలు.

"ఇదేం ధర్మ న్యాయం కాదు. డబ్బులేం చెట్లకు కాయలేదు. సిక్కులిచ్చడానికి. నీవు కూలి చెయ్యందే మేము కూలెట్లా ఇచ్చేది"

"మారాజులు న్యాయం నూరుండి కాపలు లేదే ఇంగా ఓర్సెన్నా అడగండయ్యా ఆ రెండు దినాలా నేను పస్లో కాతిన్నో రాలేదో తెల్సుత్తాది"

"ఎవరి దిపారను నాకేం తెలుసు. ఈ మాటు బుక్కులో ఉంటా నీపు మీలో [illegible] అన్నాడు యజమాని.

"ఏంటంటి [illegible] అన్నాడు యజమాని.

"ఏంటంటి [illegible] పోవ! వాడి కూలి వాడి కిచ్చేయండి వెళ్ళిపోతారు" అన్నాడు అక్కడే ఉన్న బసన్న.

"న్యాయంగా మాదర అన్యాయంగా చూసినదిక్కుదెప్పియా! పెద్ద నీతి వరుడిలా మాట్లాడుతున్నావ్" అంటూ బుసుసున్నాడు యజమాని.

"నా కూలి ఇప్పుడిప్పియ్యనంటారా బాబూగోరు" అడిగాడు పానకాలు.

"ఓహో!పెద్ద లాపాయంటులా అడుగుతున్నావే!"— కూలీ లేదూ ఏమీ లేదు వెళ్ళు" అన్నాడు తుస్కారింపుగా యజమాని.

"హుఁహుఁనీ బాబూ.మీలేస్సుంగానూలెక్కా బతికండి. ఇట్టా ఎంత మంది కట్టజీవుల బతుకులు అడోగతి పాలు సేత్తారు! ఎంత మారిది పేదల కడుపులు మాడకట్టి, నోరు కొట్టి మీరు భోగాలనుభవిత్తారు! సామీ! కట్టజీవుల- మా కూలీల ఋణం ఉంచుకొని లేదంటానికి మీ మంచెలా వచ్చింది బాబూ. ఈ అన్యాయాలిట్టా ఇంగెంత కాలం సేత్తారు.

ఏనాటికైనా మీ దినాలు జైట వదతాయిలే. ఆ దినాలు గూడా దగ్గర పడినాయి తొందరపడొద్దు. ఈ నాడు మా నోటి మందు బువ్వని కొట్టారు. రేపుటాల మీ పాలిట కుక్కలు గూడా పడవు.

మా కట్ట జీవుల బాధలు, వేదనలు, మీకు నవ్వులాటగా ఉండాయి బాబు. ఇట్టా మాతో ఎంతకాలము తమాసాలాడుకుంటారు. ఆ దండి బాబు ఎంత కాలమాడుతారో....." భాదని ఉద్రేకంతో చెళ్ళుచుచ్చుకున్నాడు పానకాలు.

"రేయ్ ఏం కూలాచ్‌రా. నీ వెక్కడా నేనెక్కడ! కూలి వెడవా! తింటానికి లేకపోయినా రోషాలెక్కువ" గట్టిగా గర్జించింది యజమాని కంఠం.

"అవునయ్యా మాలో ఈ పొడుగం ఉండాది గనుకనే ఈ మాత్రమన్నా బతగ్గలుగుతుందాము. పొరుసం! ఉచ్చనీచాలు కొంచాలికి కొంచాలికి కొంచెమైనా మీలో ఉండేగేనా ఎంత బాగుండేది-

కాని ఎప్పటికీ మీకవి రావు. ఎన్ని జీవాలకైనా మా కట్టాలు గట్టెక్కుతాయి. (శమ జీవుల బతుకుల్లో ఎన్నెల కాత్తుంది. నీకతిలో ఉన్న మా బతుకులు వెలుగు బాటలో వయనించే దినమొత్తాది బాబూ. ఇంగ మీ పాపాలు వండినాయంలే....." పానకాలు కూటలు పూర్తి చెయ్యకముందే-

"నోర్మూయ్. మదం బలిసింది నాయాళ్ళకి ఇక్కడి నుండి వెళ్తారా వెళ్ళరా. రేయ్ వీరయ్యా! వీళ్ళని బయటకు తరమరా ముందు"

"మమ్మల్ని గెంటనవసరంలేదు సామీ! మేమే పోతాం బయటకు. మీ డబ్బులూ వద్దు ఏంటీ వద్దు. కాని ఎల్లకాలం మీ ఈ హో దా, ఇట్లాగే ఉండదు. మా వర్గానికి వర్గాల కృషిఫలిస్తుంది" అన్నాడు నారాయణ.

"అవును (శమ జీవులలో ఐక్యత, బలి ష్ఠపాలు, (శమలు తప్పక ఫలిస్తుంది" అంటూ మిగతా కూలీలు [illegible]

[illegible] అన్నాడు యజమాని.

"ఏంటంటి [illegible]

మల్లెపూలు

(13 పేజీ తరువాయి)

(ప్రభావతి నాకు కాకుండా పోతోంది- యిత్యాది ఆలోచనలతో ఆ రాత్రి కలత నిదుర పోయాను.

చివరకు నేననుకున్నంతా అయింది. "(ప్రభా" పెళ్ళికి కనీసం స్నేహితుడిగా వెళామనుకున్నా, మనసుకు నచ్చకపోవుతో లేక అంతకుముందు రోజే పిట్టకథ కనిపించగానే పున్న (ప్రైవేట్ ఊరికెళ్లాను.

(ప్రభావతి (వాసిన ఉత్తరంలోని విషయాలు గుండెను పిప్పిచేస్తున్నాయి.

(ప్ర భా వ తి పెళ్ళి అయిపోయింది. ఆ రోజు అత్తవారింటికి వెళుతూ తెల్లవారు (ఝామునే నా గదికి వచ్చింది. నేనింకా లేవలేదు. కాళ్ళమీద వెళ్ళని సిడిచక్కలు పడడంతో ఉలిక్కిపడి కళ్ళు తెరిచి చూస్తే ఎదురుగుండా (ప్రభావతి.

రాని నవ్వును బలవంతంగా పెదాల మీదికి తెచ్చుకొని—

"ఏం (ప్రభా!" అన్నాను.

కళ్ళనిండా నీళ్ళు నిండిన (ప్రభావతి ఏమీ మాట్లాడలేదు.

"పెళ్ళికి లేనని కోపమా" అన్నాను కుర్చీలో కూర్చోమన్న తరువాత.

"ఎందుకు లేకుండా పోయావోతెలుసు" అంటి కళ్ళొత్తుకుంటూ. నేను విషాదంగా నవ్వాను.

"అత్తారింటికా!" అన్నాను సంభాషణను మారుస్తూ.

"ఊఁ!" అని "నేను నీకు గుర్తుంటానా మరుదూ!" అంటి. ఎంత బాధగా అందో నాకూ అంత బాధను కలిగించింది.

నేను నవ్వి: "వసంతకాలం ఉన్నన్నాళ్ళూ నేనెక్కడున్నా- ఏం చెస్తున్నా, (ప్రభావతి, మల్లెపూలు నన్నెప్పుడూ విడిచి ఉండవు (ప్రభా!" అన్నాను.

నా గదిలోంచి అమ్మకు చెప్పకానికని వెళుతూ— "బాగా చదువు కుంటావు గదూ!" అంటి బుజ్జగిస్తున్న చేస్తారులా.

రళ్ళలో నీళ్ళు నుళ్ళతిరిగినా, మగవాణ్ణి కాబట్టి నిలువుకున్నాను.

ఆరు నెలల తరువాత (ప్రభావతి మళ్ళీ పుట్టింటి కొచ్చింది.. అందుకు నా ఆల్లెరాలోని మల్లెపూలే సాక్షం అని నాలో నేనే అనుకుంటుండగానే చిరునవ్వులు చిందిస్తూ ఎదురుగుండా నిలబడి ఉంటి (ప్రభావతి"— అని చెప్పడం ముగించిన డాక్టర్ మధు మా అందరి ముఖాలను చూశాడు. ఆ తరువాత ఆయనే చేశాడో చెప్పకుండా మాంచి క్లయిమాక్స్‌లో ఆపెయడం మా రందరికీ నిరుత్సాహాన్ని కలిగించింది. మా ముఖాలను స్త్రీడీ చేసిన ఆయన పొడి దగ్గు దగ్గి, "అందుకనే నేను మల్లెపూలను తిట్టేస్తే ముందుగా కనిపించేది (ప్రభావతి మాత్రమే" అని మల్లెపూల కథను ముగించాడు డాక్టర్ మధు.

"మల్లెపూలు మల్లెపూలు" అన్న బాలవ్యక్తి గొంతు దూరంగా ఉన్న కేకేలోంచి కీలుగా వినిపించింది.

తీగలేకుండా విద్యుచ్ఛక్తి ప్రసారం

సాంకేతిక పరిజ్ఞానంలో లానర్ కిరణ ఇప్పటికే గొప్ప పురోగమనాన్ని సాధించినప్పటికి దాని ఉపయోగానికింకా కాలం పక్కువ అవసరాలున్నాయి.

2000 సంవత్సరం నాటికి సాంకేతిక శాస్త్రంలో కాలా శాఖలలో అవి (ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తాయని ఆశించబడుతోంది.

లానర్ కిరణాలమీద అధ్యయనాన్ని సమాచార వాహక శక్తిమూలంగా టెలిమ్యూనికేషన్ సాంకేతిక పద్ధతులలో వాటికి అగ్రస్థానం లభించింది.

పట్టణాలలోని టెలిఫోన్ వ్యవస్థలు తీగలతో బదులు హీలియం, నియాన్ లానర్ కిరణాలను ఉపయోగిస్తున్నాయి. లానర్ కిరణాల సహాయంతో విద్యా గోళాలను చూడగల్గడం ఒక వా స్త వం అవుతోంది.

పక్కువ ఎత్తులలో లా న ర్ కిరణ శక్తిని ఉపగ్రహాలు భూమి మీద వుండే కేంద్రాలకు పంపిస్తే బాలా చౌకగాను మరింత నమ్మకంగానూ జరిగేటట్లు చేయగలవు.

చంద్ర మండలంమీద వివిధ కోణాలలో అమర్చబడే రిఫ్లెక్టరు లానర్ నిర్దేశక సర్కిసులచే భూ మి కి చంద్రునికి మధ్య నున్న దూరాన్ని 150 సెంటిమీటర్ల వరకూ ఖచ్చితంగా లెక్క కట్టడానికి ఉపయోగించుకొనబడవచ్చు.

ఈ లానర్లను భూమి మీద (ట్రాఫిక్ భద్రత కోసం కూడా ఉపయోగించుకోవచ్చు. సుదూర రోడ్లపై లా న ర్ కమ్యూనికేషన్లను అత్యుత్కృష్టమైన భవిష్యదవకాశాలు ఏర్పడుతున్నాయి.

మీడియం-వేవ్ బాండ్ సె